మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువులు 2లో

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

"సంపూర్ణ సురక్ష" ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 54 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 23 ఫిబ్రవరి 2025



☛సిఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తెలుసుకున్న మోడీ



# టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

**హైదరాబాద్,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్ ):** ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ ఆరా తీశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను రేవంత్‌రెడ్డి.. ప్రధానికి వివరించారు. సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఘటనా స్థలికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్టు ప్రధాని మోదీ.. సీఎంకు చెప్పారు. పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు టన్నెల్ వద్దకు చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం ఘటనా స్థలికి చేరుకున్నాయి. సింగరేణి నిపుణుల బృందం కూడా అక్కడికి వెళ్లనుంది. నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద వివరాలు 2లో



☛నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది☛కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి☛విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి☛కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

## దేశవ్యాప్తంగా కులగణన చేయడమే

# రాహుల్ లక్ష్యం

**హైదరాబాద్,22(పిసిడబ్ల్యూ న్యూస్ ):** బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 వివరాలు 2లో

## కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

☛60 కోట్ల మంది వచ్చారని వెల్లడించిన యోగి



**లక్నో,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్ ):** ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న కుంభమేళాకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తుతున్నారు. కుంభమేళా తుదిదశకు చేరుకోవడంతో రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోంది. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసేందకు భారీగా తరలి వస్తున్నారు. ఈ క్రమంలో అయోధ్య, వారణాసిలను సందర్శించుకునేందుకు వెళ్లడంతో అక్కడా భక్తజనసందోహంగా వివరాలు 2లో

# సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

☛రక్షణ చర్యలు లేకుండా పనులు చేపట్టారు

☛బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

☛ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమన్న హరీష్ రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్ ):**ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో వివరాలు 2లో

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి





## బిసి రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

☛మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన

**హైదరాబాద్,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్ ):**తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించే పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వచ్చే మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో దీనికి వివరాలు 2లో

## శక్తికాంత దాస్‌కు

# ప్రమోషన్

☛ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియామకం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్ ):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెంబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచే సిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఉర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామా చేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయిట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు వివరాలు 2లో



## కోనేరు కోనప్ప సిఎం రేవంత్ రెడ్డితో భేటీ

## నిజామాబాద్ పసుపు యార్డు సందర్శన



# నల్గొండలో బర్డ్‌ఫ్లూ..

☛7 వేల కోళ్లు పాతిపెట్టిన వైనం..



**నల్లగొండ,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్):** నల్గొండ జిల్లా కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని ఓ పౌల్ట్రీ ఫారంలో భారీ సంఖ్యలో కోళ్లు చనిపో వడంతో బర్డ్ ఫ్లూ భయాందోళనకు గురిచేసింది. గ్రామంలోని రైతులు తాము నష్టపోయిన విషయాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వ సహాయం కోరుతున్నారు. చెరుకుపల్లి గ్రామంలోని పౌల్ట్రీ ఫారంలో గత కొన్ని రోజులుగా కోళ్లు అనారోగ్యానికి గురవుతుండగా, ఈ సమస్య మరి ంత తీవ్రమై సుమారు 7,000 కోళ్లు ఆకస్మికంగా మరణించాయి. ఈ ఘటనతో గ్రామస్తుల మధ్య భయాందోళనలు వ్యక్తమయ్యాయి. బర్డ్ ఫ్లూ సోకినట్టుగా అనుమానం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, రైతులు తక్షణమే స్పందించి, చనిపో యిన కోళ్లను జేసీబీ సహాయంతో పూడ్చి పెట్టారు. కోళ్లు అనారోగ్యానికి గురవుతున్న విష యాన్ని గమనించిన వెంటనే రైతులు హైదరా బాద్ నుంచి నిపుణులైన వెటర్నరీ డాక్టర్లను రప్పించారు. అయితే, పలు మార్లు వైద్యం అందించినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించ లేదు. రైతులు తమ కోళ్లను రక్షించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ, అనారోగ్యం మరింత తీవ్రమై కోళ్ల మరణాన్ని తలపెట్టింది.

## టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

(మొదటి పేజీ తరువాయి)

మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమ య్యాయి. ఈ ఉదయం మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమ యంలో కార్మికులు పని చేస్తుండగా.. అకస్మాతుగా పైకప్పు కూలిం ది. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నారు.

## కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

(మొదటి పేజీ తరువాయి)

మారింది. ఈ క్రమంలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. మహాకుంభ్ శక్తిని యావత్ ప్రపంచం కీర్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన రాష్ట్ర సామర్థ్యం, అభివృద్ధిపై నమ్మకం లేనివారు కుంభమేళాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహాశివరాత్రి లోపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ముందు అనుకు న్నామని.. కానీ దానికి ముందే అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని అన్నారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వరకు వస్తున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. మరో నాలుగు రోజుల్లో ముగియనుం డడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. అలాగే యూపి ప్రభుత్వం ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు తీసుకుంటోంది.

## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

(మొదటి పేజీ తరువాయి)

జీఎస్‌టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్లు పదవీకాలాన్ని పొడిగించారు.

## బిసి రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, చట్టాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9? మంది పాల్గొన్నారని, కేవలం 3.1? మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## పట్టాలు తప్పిన గూడ్సు

**భువనేశ్వర్ ,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్ ):**ఇటీవల చోటుచేసు కుంటున్న రైలు ప్రమాదాలు ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. రైళ్లు పట్టాలు తప్పడం, ఒకదానికి ఒకటి ఢీకొట్టడం, ట్రైన్లలో మంటలు చెలరేగడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. టెక్నికల్ సమస్యలతో, మానవ తప్పిదాల కారణంగా కూడా రైళ్లు ప్రమాదబారినపడుతున్నాయి. తాజాగా మరో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఒడిశాలో ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది.ఈ ప్రమాదంలో మూడు బోగీలు దెబ్బతిన్నాయి. ఈ ఘటన శుక్రవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది.

## మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువులు

**- మొత్తం 14,236 పోస్టుల భర్తీకి రంగం సిద్ధం**

**హైదరాబాద్,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్ ):** రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రకియతో అంగన్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.

DEPT. OF WOMEN DEVELOPMENT & CHILD WELFARE
GOVERNMENT OF TELANGANA

## దేశవ్యాప్తంగా కులగణన చేయడమే రాహుల్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే.. కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో మీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు.. సర్వేలో కూడా పాల్గొనని వాళ్ళను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు డప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు.. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాధ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదు. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయి. అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, విహెచ్, మంత్రులు భట్టి, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

**● కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**



**నిజామాబాద్,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్ ):**రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ప్లలె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కోనేరు కోనప్ప సిఎం రేవంత్ రెడ్డితో భేటీ



**హైదరాబాద్,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్ ):**సిర్పూర్ కాగజ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శనివారం సిఎం రేవంత్ రెడ్డిని కలిశారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో కలిసి కోనేరు కోనప్ప సిఎంతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. తాను ఎమ్మెల్యేగాగా ఉన్నప్పుడు మంజూరు చేసిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, నియోజకవర్గ పార్టీ బాధ్యతలను తనకు అప్పగించాలని సిఎంకు ఆయన విజ్ఞప్తి చేసినట్టుగా తెలిసింది. నియోజకవర్గంలో తన మాట నెగ్గడం లేదని, గతంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పక్కన పెట్టేశారని కోనప్ప సిఎంకు ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం.ఈ సందర్భంగా పార్టీ మార్పు విషయమై కోనప్ప స్పందిస్తూ తాను కాంగ్రెస్‌కు రాజీనామా చేసినట్లుగా బిఆర్ఎస్ లో చేరబోతున్నట్లుగా జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. చివరివరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కోనప్ప ప్రకటించారు. శుక్రవారం తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా మీడియాకు లీక్ ఇచ్చిన కోనప్ప అనూహ్యంగా యూటర్న్ తీసుకుని మళ్లీ సిఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయవర్గాలను విస్మయ పరిచింది. సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన అనంతరం కోనప్ప తన మనసు మార్చుకుని కాంగ్రెస్‌లో కొనసాగేందుకు నిర్ణయించుకున్నట్లుగా సమాచారం.

## ఫాల్కన్ ఇన్వాయిస్ కేసులో దర్యాప్తు

**హైదరాబాద్,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్ ):**ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో వేల మందిని మోసం చేసిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయడంతో విచారణ మరింత వేగవంతమైంది. హైదరాబాద్ హైటెక్ సిటీ హుడా ఎన్‌క్లేవ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించిన ఈ సంస్థ, ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో అధిక లాభాలను వాగ్దానం చేసి, రూ.1,700 కోట్ల మేర నిధులను సమీకరించింది. సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ నివేదిక ప్రకారం, ఈ సంస్థ నిర్వాహకులు దుబాయ్, మలేషియా సహా 14 షెల్ కంపెనీలకు రూ.850 కోట్లను మళ్లించినట్లు నిర్ధారణ అయ్యింది.

## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

(మొదటి పేజీ తరువాయి)

రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమిషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## నిజామాబాద్ పసుపు యార్డు సందర్శన

**● రైతులు దారుణంగా మోసపోతున్నారు: కవిత**

**నిజామాబాద్,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్ ):**నిజామాబాద్ పసుపు యార్డు ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. నిజామాబాద్ పసుపు యార్డులో.. రైతులు దారుణంగా మోసపోతున్నారని, వారం రోజులుగా ధరలు పడిపోయాయన్నారు. కేంద్రం 15 వేలు మద్దతు ధర ఇస్తామని గొప్పలు చెప్పి రైతులను మోసం చేశారని, పసుపు బోర్డు కు చట్ట బద్దత లేదన్నారు ఎమ్మెల్సీ కవిత. పార్లమెంట్ లో బిల్లు పెట్టి .. బిల్లు పాస్ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని, పసుపు మార్కెట్ లో రైతులను బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి అని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లే ఈ పరిస్థితి అని, పసుపు కు 12 వేలు ఇస్తామని గతంలో సీఎం రేవంత్ చెప్పారన్నారు. పసుపు రైతులకు బోనస్ ఇవ్వాలని, కేంద్రం పై పసుపు 15 వేలు ధర ఇవ్వాలని పోరాటం ఉంటుందన్నారు. పసుపు బోర్డుకు చట్ట బద్ధత కల్పించాలని బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామన్నారు ఎమ్మెల్సీ కవిత.



# "సంపూర్ణ సురక్ష" ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు






**బయ్యారం,ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల పరిధిలో గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కొత్తపేట సబ్ సెంటర్ పరిధిలో నామాలపాడు,సమ్మక్క సారక్క టెంపుల్ ఆవరణంలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మేనేజర్ రమేష్ అధ్యక్షతన మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 284 మందిని ఓపి చూశారు. ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి ముక్కు గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే పరీక్షలు చేయడం జరిగిందని, అదేవిధంగా కంటి సంబంధించిన ఐస్క్రీనింగ్, ఈ.ఎన్.టి పరీక్షలు కూడా చేయడం జరిగిందనిజిల్లా హెచ్ఐవి,ఎయిడ్స్,టీబిప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. రెండు వారాల నుంచి దగ్గు ఉన్న వాళ్ళందరికీ, క్షయ వ్యాధికి పరీక్ష, హెచ్ఐవి,ఎయిడ్స్, సుఖలైంగిక వ్యాధుల పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి,డాక్టర్ సతీష్,డాక్టర్ ఉస్మాన్, డాక్టర్ సాగర్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శివ, డాక్టర్ పృథ్వి,, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు,పురుషోత్తం సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,దిశా క్లస్టర్ ఆఫీసర్ సారయ్య సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్ ఎన్ టి ఈ పి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్,ఐసిటీసీ కౌన్సిలర్ రమేష్ ఎల్ టీ రమేష్, నూతన్, ఫార్మసిస్ట్ ప్రసాద్ సూపర్వైజర్ కృష్ణ చైతన్య, శ్రీ సత్య లైన్స్ ఐ హాస్పిటల్స్ సహాయ సహకారంతో, ఉచిత కంటి పరీక్షలు చెసి రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు.

# క్షయ వ్యాధిని నివారణ,నిర్మూలనకు వంద రోజుల ప్రచారం చేపట్టిన ఓరియంట్ అధికారులు

- క్షయవాదిని నిర్మూలిద్దాం... అందర్నీ ఆరోగ్యంగా ఉంచుదాం





**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా,కాసిపేట మండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం సున్నపురాయి గనులలో పనిచేస్తున్న కార్మికులకు శనివారం క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారి ఆధ్వర్యంలో సున్నపురాయి గని టి జి ఎం డి సి లిమిటెడ్ (ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్) వారు గనిలో పని చేయుచున్న కార్మికులందరికి అవగాహనా కార్యక్రమాన్ని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాగం నవీన్ నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్మికుల అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.క్షయ వ్యాధి వ్యాప్తికి గల కారణాలు, క్షయ వ్యాధి లక్షణాలు మరియు నివారణా చర్యలు గురించి క్షుణ్ణంగా చిత్ర రూపం లో వివరించారు. ఈ కార్యక్రమం లో గని అధికారులు ఎన్ పి సహారే ,కమలేశ్ , మనోహర మాలెం , ఇతర గని అధికారులు మరియు గని కార్మికులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి చేతుల మీదుగా చేయూత అందించిన మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకట రమణ రెడ్డి



**ఇల్లంతకుంట,ఫిబ్రవరి22(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద పారిశుద్ధ్య కార్మికురాలు మంద బాలలక్ష్మి కూతురు మంద అనూష పెళ్లికి మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా చీర మరియు పది వేల రూపాయలు అందించిన మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు అనూష పెళ్లి ఉన్నందున వారికి ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు ఉండడం వల్ల ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ఒక చీర మరియు 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంద రాములు, లింగయ్య, కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కడగండ్ల తిరుపతి అడ్వకేట్,రాజయ్య, శీను, శంకర్, చంద్రయ్య, సుమన్, మహేష్,కిష్టస్వామి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ అధ్యక్షునికి సన్మానం

**చిట్యాల, ఫిబ్రవరి(పిసిడబ్ల్యు న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీ కాట్రేవుల ఐలన్నకు చిట్యాల మండల కళాకారుల ఐక్యవేదిక తరపున సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిట్యాల మండల కళాకారుల అధ్యక్షులు గూడెపు రజనీకాంత్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై కలాన్ని ఎక్కిపెట్టి నిరంతరం అక్షర శ్రామికుడిగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఎన్నో సేవలు చేస్తున్నారని ఐలన్నను కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మండల గౌరవ అధ్యక్షులు చింతల రమేష్ , జానపద గేయ రచయిత దాసారపు నరేష్, బానోతు రాజు నాయక్, గాయకులు పుల్ల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు



# అంగన్ వాడి కేంద్రాలలో సూపర్ వైజర్ల పర్యవేక్షణ శూన్యం

- గ్రామాలలో అంగన్వాడి సెంటర్లకు తాళాలు




**బయ్యారం,ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండల పరిధిలో గల పలు అంగన్ వాడి కేంద్రాలలో సిబ్బంది నామ మాత్రంగా విధులు నిర్వహింసిస్తున్నారని, సెంటర్ లలో ఆయాలతో విధులు నిర్వహిస్తూ,టీచర్లు వారి స్వంత పనుల్లో నిమగ్నమై పోతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.మండలంలో 29 పంచాయతీల పరిధిలో 90 మిని, మెయిన్ అంగన్ వాడి సెంటర్ లలో టీచర్లు విధులు నిర్వహిస్తునారు.శనివారం కాచపల్లి పంచాయతీ పరిధిలోని మొట్ల గూడెం, కోయగూడెం,చౌక్లా తండ, సోమ్లా తండా,పాప్లి తండ పంచాయతీ పరిధిలలో చుంచుబంధం తండా మిని అంగన్ వాడి కేంద్రాలకు శనివారం తాళాలు వేసి ఉన్నాయి.కిష్టాపురం అంగన్ వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ విధులకు హాజరు కాకుండా ఆయాలతో మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లలకు పౌష్టికాహారం ఇస్తూ విద్యాబుద్ధులు నేర్పుటకు అంగన్వాడీ సెంటర్స్ ఏర్పాటు చేశారు,దీనితో మండలంలో అంగన్వాడీ సెంటర్ లపై సూపర్వైజర్ల పర్యవేక్షణ లేకపోవడంతో అంగన్వాడీ కేంద్రాల్లోని టీచర్లు, ఆయాలు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అంగన్వాడి టీచర్లు వారి సొంత గ్రామాలలో మొక్కుబడిగా విధులు నిర్వహిస్తూ వారి సొంత పనులు నిర్వహిస్తున్నట్లు విద్యార్థు లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.దీనిపై మండల అంగన్ వాడి సూపర్ వైజర్ కు ఫోన్ చేయగా అందుబాటులో లేరు.దీనిపై మహబూబాబాద్ జిల్లా అంగన్ వాడి సిడిపిఓ శిరీష ను వివరణ కోరగా అంగన్ వాడి టీచ్చర్లు,సూపర్ వైజర్ లకు ముందస్తు సమాచారం లేకుండా,అంగన్ వాడి కేంద్రాలకు తాళాలు వేస్తే సూపర్ వైజర్, టీచర్లకు మెమో జారి చేస్తామని తెలిపారు. దీనిపై మండల సూపర్ వైజర్ లకు ఫోన్ చేసి పూర్తి సమాచారం తీసుకొని బాధ్యులపై తదుపరి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# లవంగంతో పాలు సేవిస్తే ఎంతో మేలు..

- ఆయుర్వేద నిపుణులు



**బయ్యారం,ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యు న్యూస్):** లవంగం పాలు తరచూ తాగుతూ ఉంటే ఆరోగ్యానికి అనేక ఉపయోగాలు వున్నాయి. పాలలో లవంగా పొడిని కలిపి తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు ఆయుర్వేద,ఆరోగ్య నిపుణుల.లవంగా పాలు తాగితే జీర్ణవ్యవస్థ బలపడుతుంది. పొట్టను శుభ్రపరచడంలో లవంగాలు సాయపడతాయి. ముఖ్యంగా లవంగ పాలు పురుషుల్లో సంతానోత్పత్తికి స్టామినా బూస్టర్గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. లవంగాలలో ప్రోటీన్, ఐరన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి బీపిని అదుపులో ఉంచుతాయి.బద్దకం, అలసట,నీరసం అన్ని క్షణాల్లో మాయమవుతాయి. మలబద్దకం,అజీర్ణం,కడుపు ఉబ్బరం,నొప్పి వంటి సమస్యలకు లవంగం పాలు అమృత సమాన ఔషదంగా చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు. లవంగాలలో ప్రోటీన్, ఐరన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి.ఇవి బీపిని అదుపులో ఉంచుతాయి. బద్దకం,అలసట,నీరసం అన్ని క్షణాల్లో మాయమవుతాయి. బరువు తగ్గడానికి సహాయ పడుతాయి. పెద్ద పేగును శుద్ధి చేసి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో లవంగం పాలు అద్భుతంగా సహాయ పడతాయి.దంతాలు, ఎముకలు బలపడతాయి. పంటి నొప్పి, నోటి దుర్వాసన, వాపు నుండి ఉపశమనం కలిగిస్తాయి. చిగుళ్ళు వాపు, మొదలైన సమస్యల నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. లవంగం పాలు తాగడం వల్ల శరీరంలోని రక్తపోటు స్థాయి అదుపులో ఉంటుంది. రక్తపోటును నియంత్రించే లక్షణాలు లవంగాల్లో ఉన్నాయి. అందుకే బీపీ రోగులు లవంగాల పాలు తాగాలని నిపుణులు చెబుతున్నారు. లవంగాల పాలు తాగితే జీర్ణవ్యవస్థను బలపడుతుంది. పొట్టను శుభ్రపరచడంలో లవంగాలు సాయపడతాయి. లవంగాల్ని పాలులో కలిపి తాగితే జీవ క్రియ వేగవంతం మై శరీరానికి బలం చేకూరుతుంది.అలసట, బద్ధకం తొలగిపోతాయి. ఇందులో ఉండే క్యాల్షియం, పొటాషియం శరీరంలో కొత్త శక్తిని నింపుతాయి. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. జలుబు, దగ్గుతో బాధపడేవారికి ఇది సూపర్ డ్రింక్ అంటున్నారు సేవించే ప్రజలు.

# దేవుని మందిరం పరలోక రాజ్యానికి మార్గం

- యావె సమాజ ప్రార్ధన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్
- ఘనంగా యావె సమాజ ప్రార్థన మందిర వార్షికోత్సవం






**ఖమ్మం, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ ప్రతినిధి):** దేవుని మందిరంలో ప్రార్ధన పరలోకరాజ్యానికి మార్గమని యావె సమాజ ప్రార్థనా మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. ఖమ్మం నగరంలోని రమణగుట్టలో యావే సమాజ ప్రార్ధన మందిర 9వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా పాస్టర్ రత్నపాల్ బైబిల్ ను బోధిస్తూ... పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ లోని అదికాండం 28 : 17, 2దినవృత్తాంతములు 7 : 13-14, కీర్తనలు 84 : 4 వాక్యాలను పరిశీలించినట్లయితే పరమ తండ్రి అయిన యావె మందిరం ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు. కొత్త నిబంధన 1తిమోతి 3 : 14-15 ప్రకారం సత్యాన్ని అనుసరించే సంఘమే దేవుని మందిరం అని స్పష్టం చేశారు. ప్రవక్తలు, శిష్యులు, యాషువ మెస్సీయ వారు ఆచరించిన లేఖానుసారమైన 1 పేతురు 2 : 5 ప్రకారం ధర్మశాస్త్రము, కట్టడలు, పండుగలు, దినాలు ఆచరించువారే ఆత్మ సంబంధమైన మందిరాలుగా కట్టబడుతున్నారని అన్నారు. వారికి పరలోకరాజ్యం కలదన్నారు. బైబిల్ నందు ఎలాంటి సందేహాలున్నా పూర్తి వివరాలకు 9989841107 ఈ నెంబర్ ను సంప్రదించాలని అన్నారు. ముందుగా చేసిన ప్రారంభ ప్రార్ధనలు, భక్తిశ్రద్ధలతో విశ్వాసులు, చిన్నారులు పాడిన పాటలు, చదవబడిన ధర్మశాస్త్రము, పరలోక ప్రార్థన ఎంతో విశ్వసనీయతను కనబరిచాయి. అనంతరం సంఘ పెద్దల కమిటీ ఏర్పాటు జరిగినది. వారిలోబాసిపంగు ప్రసాద్, మోదుగు మోషే, ఆంబోజి జీవరత్నం, పాలడుగు అభిషేక్, గడ్డం కలమ్మ, జిల్లా ఏమీమా, మోదుగు సుధ ఉన్నారు. వీరు సంఘ అభివృద్ధికి, సువార్త పరిచర్యకు, సంఘ కాపరికి, సంఘానికి మధ్య వారిదిగా ఉంటూ దేవుని వాక్యానికి లోబడి పనిచేయాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సువార్తికులు ఆర్ నెహెమ్యా పాల్, సువార్త సహకారులు వడ్లమూడి ప్రశాంత్, రూప్లాల్, కొరకుప్పుల డేవిడ్, పాలడుగు అనిత, ఆంబోజి పావని, సుజాత, స్వరూప, పర్మిళ, ఎస్తేరు, రూతు, రిబ్కా, కొరకుప్పుల సునీత, దానియేలు, హానోకు, ఐజక్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

- 50 కేజీల బియ్యం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగ జ్యోతి



**ములుగు జిల్లా, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తాడ్వాయి మండల కేంద్రంలోని కొడిశేల గ్రామానికి చెందిన పిడబోయిన లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా వారి కుమారులైన సతీష్ వెంకన్న వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పాయం నరసింహారావు యాప నారాయణ చేల లక్ష్మి మంకిడి లక్ష్మి పిడబోయిన సుగుణ నాలి కాంతారావు ఇర్ప విజయ నాలి రమేష్ చింత సమ్మక్క పాయం నర్సింగారావు ఊకే రమేష్ చెన్నూరి వెంకన్న పాయం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

# కురవి వీరభద్రుడికి 300 గ్రాముల వెండి కుంభహారతి బహుకరణ...



**కురవి, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా పేరుగాంచిన పుణ్యక్షేత్రమైన కురవి వీరభద్ర స్వామి కీ ఖమ్మం వాస్తవ్యులు వేదం నరేష్ కుమార్ శర్మ అనే భక్తుడు 300 గ్రాముల వెండి కుంభ హారతి ని బహుమానంగా దేవస్థానానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రావణ సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, ధర్మకర్తలు, బాలగాని శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

# బావిలో పడి వివాహిత మృతి

- కేసు నమోదు చేసిన ఎస్.ఐ తిరుపతి

**బయ్యారం క్రైమ్, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని రుద్రమదేవి కాలనీ చెందిన బత్తుల ఉష ( 32) బావిలో పడి మృతి చెందినది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మృతురాలి భర్త బత్తుల అప్పయ్య ల మధ్య కుటుంబ విషయంలో శుక్రవారం మాట మాట అనుకొని భర్త ఇంటి నుండి బయటకు వెళ్లిన అనంతరం బార్య ఇంట్లో కనిపించక పోవడంతో అన్ని ప్రాంతాలలో వెతికినా దొరికక పోవడంతో ఇంటి పక్కనే బావిలో మృతి దేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడం తో మృతురాలి అన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతు రాలికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నట్లు తెలిపారు.

# బయ్యారంలో కబడ్డీ 'షూట్ అవుట్ కం లీగ్ మ్యాచ్'

**బయ్యారం క్రీడ, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కబడ్డీ క్రీడకు పూర్వ వైభవాన్ని తీసుకు వచ్చేందుకు బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మూడు జిల్లాల స్థాయి కబడ్డీ షూట్ అవుట్ కం లీగ్ మ్యాచ్ లు శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల స్థాయి పోటీలను సీనియర్ క్రీడాకారులు ప్రారంభించారు. ఈ పోటీలలో మొదటి మ్యాచ్ కాలనీ నాచారం వర్సెస్ (ఆలేరు) ఇస్రా తండ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో కాలనీ నాచారం జట్టు విజయం సాధించింది. బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ సారథ్యంలో కబడ్డీ క్రీడలు మొదటి సరిగా మ్యాట్ పై నిర్వహించడం వల్ల క్రీడాకారులకు జిల్లా,రాష్ట్ర స్థాయిలో అడే అనుభవం వస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కబడ్డీ పోటీలు నిర్వహణ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు,వ్యాయామ ఉపాధ్యాయులు,కబడ్డీ సంఘాల ప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శతగాత్రుడికి రూ.47,000లు ఆర్థిక సహాయం అందించిన ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్

**- దాతలకు రుణపడి ఉంటాం: నరిశెట్టి ఆనంద్ రావు**



**ములుగు జిల్లా, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరు నాగారం గ్రామం కు చెందిన పండగ సునీల్ అనే యువకుడు తాడ్వాయి సమీపంలో బైక్ పైన వస్తుండగా లారీ డికొట్టగా తలకు తీవ్రగాయం అవటం తో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించినరు సునీల్ ఆర్థిక స్థోమత తెలుసుకున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్ దాతల ద్వారా 47,000 రూపాయలు సేకరించిన్నారు అట్టి రూపాయలు బ్లడ్ డోనర్స్ గౌరవసభ్యులు ఆనంద్రావ్ వారి కుటుంబ సభ్యులకు అందించినారు. ఆనంద రావ్ మాట్లాడుతూ సునీల్ ఆరోగ్యం బాగుండాలని కోరుకున్నారు అలాగే సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియచేసారు ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సభ్యులు మహమ్మద్ మున్నా ఎండీ సులేమాన్ సర్వ సాయి ఎండీ రియాజ్ ప్రశాంత్ చాంద్ లకావత్ పాల్గొన్నారు

# నేడు మాదిగ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహనా సదస్సు

**ఖమ్మం, ఫిబ్రవరి 22 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మాదిగ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహనా సదస్సును ఖమ్మంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ జె.చంద్రమౌళేశ్వరరావు, బొక్కా దయాకర్, కె.అనిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో వ్యాపార రంగంలో రాణించడం ఎలా.? పారిశ్రామిక రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మనుకున్న అవకాశాలు, మార్కెటింగ్ రంగంలో మెజార్టీ వాటాను పొందడం ఎలా..? వివిధ రకాల పరిశ్రమ స్థాపనకు స్థలం పొందడ ఎలా..? వ్యాపార రంగంలోకి ప్రవేశించకపోతే జరిగే నష్టాలు, కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై నిపుణులచేత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు గుంటూరుకు చెందిన ఈటిఎండి ఫౌండర్ ఏ.ఎం డేవిడ్ రాజు, కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ జె.మధుకర్ హాజరు కానున్నట్లు తెలిపారు. మాదిగ నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# మనో వ్యాధికి మందు లేదు - నిజమా?: డా. పిల్లుట్ల స్వామి

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మనసు చాలా చంచలమైనది. అది ఎప్పుడూ ఒకేలా ఉండదు. కొన్ని సందర్భాల్లో ఆనందంగా ఉంటుంది, మరికొన్ని సందర్భాల్లో బాధలో మునిగిపోతుంది. మనస్సు మారే విధానాన్ని ఎవరూ ఖచ్చితంగా చెప్పలేరు. అందుకే పెద్దలు "మనో వ్యాధికి మందు లేదు" అని అంటారు. కానీ దీని అర్థం మనసును బాగుచేయలేమనే కాదు. నిజానికి, మనస్సును మనమే మారుస్తామని అర్థం.మనస్సును మారుస్తున్నది ఎవరు?మన జీవితం అనేక అనుభవాలతో నిండిపోతుంటుంది. కొన్ని అనుభవాలు మమ్మల్ని మోటివేట్ చేస్తాయి, మరికొన్ని నిరాశ కలిగిస్తాయి. కానీ మనిషి నిజమైన శక్తి అతని ఆలోచనలే. మన ఆలోచనలు మన జీవితాన్ని నిర్దేశిస్తాయి. చెడ్డ ఆలోచనల్ని దాచిపెట్టడం వల్ల అవి మనల్ని లోపల నుంచి తినేస్తాయి. అలాంటివి ఎవరికీ చెప్పకూడదు, అమలు చేయకూడదు.మంచి ఆలోచనల పయనంమంచి ఆలోచనలు వచ్చినప్పుడు వాటిని పదిమందితో పంచుకోవడం ఎంతో మంచిది. కేవలం చెప్పడం మాత్రమే కాదు, వాటిని మన జీవితంలో అమలు చేయడం చాలా ముఖ్యమైనది. మంచి ఆలోచనలు, మంచి అలవాట్లు మన మనస్సును స్వచ్ఛంగా, ప్రశాంతంగా ఉంచుతాయి. ఇది సాధించాలంటే మనలో చిత్తశుద్ధి ఉండాలి. ఈ చిత్తశుద్ధి మన జీవితాన్ని సానుకూల మార్గంలో నడిపిస్తుంది.మనస్సు మలుపు తిరగడం మన చేతిలోనే ఉందిమనో వ్యాధికి మందు లేదని అనేది ఒక భావన మాత్రమే. నిజానికి, మన మనస్సును ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచుకోవడం పూర్తిగా మన చేతిలోనే ఉంటుంది. మంచి ఆలోచనలను పెంచుకుంటూ, చెడు ఆలోచనలను తుడిచిపెట్టేస్తూ ముందుకు సాగితే, మన జీవితంలో ప్రశాంతత పెరుగుతుంది. అందుకే, మనస్సును మంచి మార్గంలో నడిపించుకోవడం మన బాధ్యత.మనసు ఆరోగ్యంగా ఉంటేనే జీవితం ఆనందంగా ఉంటుంది!



# రేవంత్ రెడ్డిని వెంటాడుతున్న నిజాలు: మాజి మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ సంధర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ...తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన కేసీఆర్ ఆనవాళ్లు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కళ్లు తెరిపించిన సంఘటన ఇది.ఒక గిరిజన తండా నుంచి తొలిసారి ఎంబీబీఎస్ సీట్ సాధించి డాక్టర్ కాబోతున్న సత్యజ్యోతి విజయం ఎలా సాధ్యమైంది అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ నేతలను ప్రశ్నించిన బి ఆర్ ఎస్ మాజి మంత్రి హరీష్ రావు.కేసీఆర్ 250 గురుకులాలను 1020కి పెంచడం వల్ల,మెడికల్ కాలేజీలను 5 నుంచి 33కి పెంచడం వల్ల,ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసినందువల్ల,కేసీఆర్ వజ్ర సంకల్పం వల్లే సత్యజ్యోతిలాంటి ఎందరో బడుగు వర్గాల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు.కేసీఆర్ ఆనవాలు చెరిపేస్తే చెరిగిపోయేది కాదు రేవంత్ రెడ్డి.అది తెలంగాణ ముఖచిత్రంపై ఆయన చేసిన చెరగని సంతకం అని హరీష్ రావు కొనియాడారు.

# మెదక్ పార్లమెంట్ బిఎస్ఎన్ఎల్ బిజినెస్ టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన బిఎస్ఎన్ఎల్ బిజినెస్ ఏరియా టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో బిఎస్ఎన్ఎల్ సంస్థ బలోపేతం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి చేపట్టాల్సిన చర్యలు, సంస్థ పునరుజ్జీవనానికి అవసరమైన మార్గసూచీలు పై సభ్యులు మరియు అధికారులు విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ పరిధిలో బిఎస్ఎన్ఎల్ సేవల విస్తరణ, నూతన టెలికాం సౌకర్యాల ఏర్పాటు, ఆధునిక సాంకేతికతలను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బిఎస్ఎన్ఎల్ సంస్థ పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు అధికారులు మరియు కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించబడింది.అదేవిధంగా, మెదక్ పార్లమెంట్ పరిధి నుండి నూతనంగా టెలికాం అడ్వైజరీ కమిటీకి సభ్యులుగా నియమితులైన వ్యక్తులను అధికారికంగా కమిటీకి పరిచయం చేయడం జరిగింది. కొత్తగా నియమించబడిన సభ్యులు తమ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ బిఎస్ఎన్ఎల్ సంస్థ అభివృద్ధికి సహకరించాలన్న ఆశయాన్ని సభలో వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు, టెలికాం రంగ నిపుణులు, కమిటీ సభ్యులు మరియు ఇతర ప్రతినిధులు హాజరై, వివిధ అంశాలపై చర్చించి, సంస్థ బలోపేతానికి గణనీయమైన నిర్ణయాలను తీసుకున్నారు.

# సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తాం

- **పలు డిమాండ్లతో ఆర్డిఓ గణేష్‌కి వినతి పత్రం అందజేత**



**తొర్రూరు ప్రతినిధి, ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు పట్టణ ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం పై దశల వారి పోరాటాలను ఉధృతం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం రోజు తొర్రూర్ లో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.తొర్రూరు ప్రాంత సమస్యల పై వామపక్ష పార్టీల నాయకులు ధర్నాను ఉద్దేశించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలో నిర్మించాలని, తొర్రూరు పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు.దీనిలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని ఆహ్వానించారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం, బాలికల హై స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆర్డీవో మీ డిమాండ్ల ను జిల్లా కలెక్టర్ కు అందకేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల బందు మహేందర్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, సోమిరెడ్డి, గుద్దేటి సాయి మల్లు, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య వెంకట్ రెడ్డి, యాకన్న,తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, జితేందర్ రెడ్డి, వెంకన్న, మహేందర్ మురళి సంతోష్ నందీశ్వర్, సాయిలు, యాకయ్య, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసం సందర్భంగా హుజూరాబాద్ డివిజన్‌లో మస్జిద్,ఈద్గా,ఖబ్రాస్తాన్‌లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించండి..

- **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి మహమ్మద్ ముజహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**కరీంనగర్ జిల్లా, ఫిబ్రవరి22(పీసీడబ్ల్యూ న్యూస్):** నేడు శనివారం రోజు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ పమేలా సత్పతిని హుజురాబాద్ డివిజన్ మస్జీద్,ఈద్గా,కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కలిసి, వచ్చే నెల పవిత్ర రంజాన్ మాసం తేదీ అనగా 2-3-2025 నుండి ఏప్రిల్ మొదటివారం వరకు రంజాన్ నెల ఉపవాసాలు కొనసాగుతాయి కనుక రంజాన్ ఉపవాసాలు ప్రారంభం అవుతున్నందున హుజురాబాద్ డివిజన్ లో ఉన్న అన్ని మసీదులకు,ఈద్గాలకు,కబ్రుస్థాన్లో పరిశుభ్రత చేయుటకు హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలతొ పాటు ఇల్లంతకుంట,కేశవపట్నం సైదాపూర్,వీణవంక గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మసీదులలోని చుట్టుపక్కలలో పరిశుభ్రత చేయించటం,నీటి సౌకర్యం కల్పించడం మరియు మసీదులలో మున్సిపల్ మరియు గ్రామాలలోని మస్జిద్ లలో గ్రామ పంచాయతీల ద్వారా ప్రతిరోజు వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటి సరఫరా చేయించడం,మస్జిద్ ఆవరణలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం,ఈద్గా కబ్రిస్తాన్లో పెరిగిన పిచ్చి చెట్లను తొలగించడం మరియు పండుగ రోజు ఈద్గాల వద్ద వాటర్ ట్యాంకర్,పండల్స్,సౌండ్ సిస్టం,కలరింగ్ మరియు మసీదుల చుట్టూ తాత్కాలిక లైటింగ్ లాంటి సదుపాయాలు కల్పించేలా మున్సిపల్,గ్రామపంచాయతీ అధికారులకు,రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటారు కనుక విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని, హుజురాబాద్ పట్టణంలో ముస్లిం సోదరులకు ఒకటిన్నర ఎకరాల కబ్రిస్తాన్ స్థలం కేటాయించడం జరిగింది. దాని హద్దులు సర్వే ల్యాండ్ అధికారులచే సర్వే చేయించి హుజురాబాద్ మస్జిద్ కమిటీ వారికి భూమి ధ్రువీకరణ పత్రాలు అప్పగించాలని,సైదాపూర్ మండలంలోని ఎలాబోతారం గ్రామానికి చెందిన ముస్లిం కబ్రిస్తాన్ 8 గుంటల స్థలంలో ఓ వ్యక్తి కబ్రస్థాన్ స్థలాన్ని ఆక్రమించుకోవడంతో కబరస్తాన్ లోని సమాధుల వద్ద వెళ్లే దారి లేక ఇబ్బంది పడుతున్నారు కావున ఈ సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు.

# నాగిల్గిద్ధ బిజెపి మండల అధ్యక్షుల ఆద్వర్యంలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండలంలో ముక్తాపూర్, వల్లూరు, మార్గి, షాపురే, బిజెపి మండల అధ్యక్షుడు రాజశేఖర్ జి నాగపురి ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రచారం చేయడం జరిగింది ఈ సంధర్భంగా అధ్యక్షులు రాజశేఖర్ నాగపురి మాట్లాడుతూ. 317 జీవోతో ఉపాధ్యాయుల ఉసురు తీసింది.గ్రూప్ నియామకాల్లో 1:50 నిష్పత్తిలో ఎంపిక చేసి అభ్యర్థులకు అన్యాయం చేసింది.నోటిఫికేషన్ల ఇవ్వక నిరుద్యోగుల ప్రాణాలు పొట్టనపెట్టుకుంది ప్రమోషన్లు, ట్రాన్స్ఫర్లు, డీఏలు, పదోన్నతులు వంటి ప్రతీ అంశంలోనూ నమ్మించి నట్టేటా ముంచింది కాంగ్రెస్ మోసపరులకు ఓటుతో బుద్ధిచెబుదాం మార్గదర్శకులకు ఓటుతో పట్టంకడుదాం. కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారి, మరియు టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య గారికి ఓటు వేసి గెలిపించవలసిందిగా ప్రచారం చేయడం జరిగింది. పాల్గొన్న నాయకులు మండల్ ప్రధాన కార్యదర్శి రాజు స్వామి, బీజీవైఎం మండల్ అధ్యక్షులు రమేష్ నాగశెట్టి పాటిల్, రాజ్‌కుమార్ మాజీ సర్పంచ్ చప్తా బసవరాజ్,ప్రక్ష్ పవార్, అంజన్న,జగన్నాథ్, తుకారాం,తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప నేత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్

- **సుడా ఛైర్మన్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..**
- **దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా మైనారిటీ నేతకు అవకాశం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది: కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం.డి. తాజ్...**




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ మొదటి విద్యా శాఖ మంత్రి స్వర్గీయ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి సుడా ఛైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఇతర నేతలు హాజరై అబుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప నేత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని, దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని దేశంలో అక్షరాస్యత శాతం పెంచి ఈ దేశాన్ని నాగరికత వైపు నడిపించిన మేధావి అబుల్ కలాం గారు.. మైనారిటీ నేతకు అవకాశం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది, కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని వారిని చిన్నచూపు చూస్తూ పరోక్ష దాడులకు దిగుతున్నారని అన్నారు, అబుల్ కలాం గారు ఆశయ సాధనకోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్, నేహాల్ అహమ్మద్, ముస్తాక్ , లాయిఖ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కంరుద్దీన్, సలీమ్ ఉద్దీన్ ,కాజా ఖాన్ ,మహమ్మద్ చాంద్ ,షబానా మహమ్మద్ హనీఫ్, విక్టర్ ,కుర్రపోచయ్య ,అబ్దుల్ బారి, షహేన్షా, బషీరుద్దీన్, ఆరిఫ్ ఖాన్, వంగల విద్యాసాగర్, అజీమ్, ఇమామ్, అస్మత్ ,జమీల్ ఖాన్, కలీం, అక్బర్ ,మంద మహేష్, కుంభాల రాజకుమార్ ,వీర దేవేందర్ ,ముల్కల యోనా, నాగుల సతీష్, వనం రాము, తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి



**ములుగు జిల్లా, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో యూనియన్ సభ్యత్వాలను శనివారం జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్ లు కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ఏ యూనియన్లు ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి సభ్యునికి 5 లక్షల ప్రమాద భీమా ను రాష్ట్రం అంతటా అమలు చేస్తున్నామని తెలిపారు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు మాట్లాడుతూ ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క జర్నలిస్టు ఉపయోగించుకోవాలని ములుగు జిల్లాలోని జర్నలిస్టులందరూ సభ్యత్వం తీసుకొని దీనివల్ల వల్ల కలిగే ప్రయోజనాలను సభ్యులందరికీ వివరించారు అదేవిధంగా విలేకరులందరం కలిసి ఐకమత్యంగా పోరాడాలనేదే మన యూనియన్ యొక్క లక్ష్యం అని తెలిపారు టి.ఎస్.జె.యు ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు పడమటింటి నగేష్ కోశాధికారి పొన్నాల స్వామి ఉపాధ్యక్షులు ఏ నరేష్ హరినాదం కునూరు మహేందర్ కిరణ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తిప్పనపల్లి రాజు కే రాజు సభ్యులు కె అనిల్ కుమార్ ఎం సంపత్ కోటిలింగాచారి సంపంగి సాంబరాజు కె రవి గంద్రత్ విజయాకర్ రమేష్ చిరంజీవి పాల్గొన్నారు

# ఆఖరి మజిలికి ముక్తి ఆశ్రమ్...

- పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్
- బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ



**మంథని, ఫిబ్రవరి22(పిసిడబ్ల్యూ న్యూస్):** అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణానికి చెందిన ఇజ్జగిరి కిష్టయ్య లో ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల కిష్టయ్య మరణించగ అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీ కరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమాలు చేసుకుంటున్నారు. శనివారం ఆ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శిం చారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# ప్రైవేట్ ఉద్యోగస్థుల శ్రమ దోపిడికి గురి చేస్తున్న పది గంటల కన్న ఎక్కువ సేపు పని చేపిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై శాఖాపరమైన చర్యలు తీసుకొనుట గురించి కరీంనగర్ జిల్లా విద్యాధికారికి వినతి



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని 47వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సర్దారిని కమల్ జిత్ కౌర్ విద్యాసంస్థలపై శాఖాపరమైన చర్యలు తీసుకొనుట గురించి కరీంనగర్ జిల్లా విద్యాధికారికి విన్నతి పత్రం అందజేశారు, ఆమె మాట్లాడుతూ...భారత కార్మిక చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ ఉద్యోగస్థులకు 8 గంటలకన్న ఎక్కువ సేపు పని చేపిస్తే ఆ పనికి జీతం కట్టివాల్సి వస్తది కాని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం తమ ఉద్యోగస్థుల శ్రమ దోపిడి చేస్తున్నారు. ప్రైవేట్ ఉద్యోగస్తులు వాళ్ళ ఉద్యోగంతో పాటు చేయాల్సిన పని గంటల కంటే ఎక్కువ పని చేపించుకుంటున్నారు. బోధనతో పాటు బోధనేతర పనులు చేపిస్తున్నారు. కొంత మంది ప్రైవేట్ విద్యాసంస్థ అధినేత (చెర్మన్) వారి దగ్గర పని చేస్తున్న ప్రైవేట్ ఉద్యోగస్థులకు పాఠశాల సమయం అయిపోయిన తరువాత వారితో బానిసలుగా వేరె ఇతర పనులు చేపిస్తు వారికి మానసికంగా మరియు శారీరకంగా హింసిస్తున్నారని తెలిపారు, తమరితో మనవి చేయునది ఏమనగా ప్రైవేట్ సంస్థలలో పని చేసే ఉద్యోగస్థులు వారి కుటుంబానికి మరియు వారి పిల్లలకు సమయం ఇవ్వలేక పోతున్నారు, మరియు ప్రైవేట్ ఉద్యోగస్థులకు పి.ఎఫ్ సదుపాయం ఇవ్వడము లేదు, పీ.ఎఫ్ గురించి అడిగితే సంబంధిత యాజమాన్యం వారు మీరు ఉద్యోగం చేస్తే చేయండి లేక పోతే వేరె వారిని ఉద్యోగంలో పెట్టుకుంటాము అని భయపెట్టుచున్నారని.కావున ప్రైవేట్ ఉద్యోగస్థుల పై దయతలచి వారి పీ.ఎఫ్ మరియు శ్రమ దోపిడికి గురి కాకుండా 8 గంటల కంటే ఎక్కువ పని చేయనివ్వకుండా ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ ఉద్యోగాల పక్షాల మేము కోరుతున్నామని చెప్పారు.



# కళామతల్లి, బుల్లి తెర ఆణిముత్యం మన చంద్రవ్వ (సుజాత దీక్షిత్ దీవి)



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** సుజాత దీక్షిత్ తెలుగు నాటకరంగ, టీవీ, సినిమా నటి, వ్యాఖ్యాత. పలు టీవి ఛానళ్ళలోనూ, స్టేజీల మీద వివిధ కార్యక్రమాలకు, వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సుజాత, వి6 న్యూస్ ఛానల్లో ప్రసారమవుతున్న తీన్మార్ వార్తలు కార్యక్రమంలో చంద్రవ్వ పాత్రతో గుర్తింపు పొందింది.సుజాత జూలై 10న సంగారెడ్డిలో జన్మించింది. తండ్రి రామస్వామి సంగారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలో సంగీత ఉపాధ్యాయుడిగా పనిచేసి, పదవీ విరమణ పొందాడు. అమ్మ లక్ష్మీ గృహిణి. సుజాతకు ముగ్గురు అన్నలు, ఒక అక్క. చిన్నప్పటి నుండే చదువులో చురుగ్గా ఉన్న సుజాత సికింద్రాబాదులోని వెస్లి బాలికల ఉన్నత పాఠశాలో 10వ తరగతి వరకు, తార్నాకలోని రైల్వే జూనియర్ కళాశాలలో ఇంటర్ వరకు చదివింది. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బి.కామ్ డిగ్రీ పూర్తిచేసి హైదరాబాదు విశ్వవిద్యాలయంలోని నృత్యశాఖలో, తెలుగు విశ్వవిద్యాలయంలోని జర్నలిజంశాఖ, తెలుగుశాఖ, రంగస్థల కళలశాఖలలో పీజీలు చేసింది. మెదక్ జిల్లా జానపద కళారూపాలు అనే అంశంపై పిహెచ్.డి. పరిశోధన కూడా చేసింది.నటుడు, నట శిక్షకులలైన డి.యస్. దీక్షితులు దగ్గర నటనలో శిక్షణ కొరకు వెళ్ళినప్పుడు దీక్షిత్ కొడుకు శ్రీధర్ దీక్షిత్ తో జరిగిన పరిచయం ప్రేమగా మారి, పెళ్ళి చేసుకున్నారు. శ్రీధర్ దర్శకత్వ శాఖలో పనిచేస్తున్నాడు. వీరికి ఒక కొడుకు శ్రీశ్రీ.నాలుగేళ్ళ వయసులోనే కూచిపూడి నృత్యాన్ని నేర్చుకోవడమేకాకుండా 1995లో తెలుగు విశ్వవిద్యాలయంలో కూచిపూడిలో శిక్షణ తీసుకున్న సుజాత రవీంద్రభారతిలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ నాట్యప్రదర్శనలు చేసింది. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని పలు అవార్డులు అందుకుంది. జన విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో ఆక్షరకళ యాత్రలో మెదక్ జిల్లా, నిజామాబాదు జిల్లాల్లో వీధి నాటకాలు, గొల్లసుద్దుల ప్రదర్శనలలో పాల్గొన్నది. ప్రస్తుతం ఔత్సాహికులకు కూచిపూడి నృత్యాన్ని నేర్పిస్తూ, కర్ణాటక సంగీతాన్ని నేర్చుకుంటోంది.తెలుగు విశ్వవిద్యాలయంలోని రంగస్థల కళలశాఖలో ఎం.పి.ఏ. చదివిన సుజాత నాటకాలు, నాటికల్లో ప్రధాన పాత్రల్లో నటించింది. ఆమె నటించిన కొన్ని నాటకాలు భరత విలాపం (సీత)%లి2రి% భాగ్యనగర్ (భాగమతి)%లి3రి% లోక రక్షకుడు (మరియా)%లి4రి% మహాత్మ జ్యోతిరావు పూలే (సావిత్రిబాయి పూలే) ప్రతాప రుద్రమ (మాచల్దేవి)%లి5రి%చిన్నప్పటి నుంచి స్టేజ్‌పై ప్రదర్శనలు చేసిన అనుభవం ఉండడంతో హమేషా తమాషా కార్యక్రమంలో డ్యాన్స్ చేసింది. హైదరాబాదు విశ్వవిద్యాలయంలో పీజీ చేసేటప్పుడు సాంప్రదాయ దుస్తులు వేసుకొని స్టేజ్‌పై ఒక పాట పాడింది. అది చూసిన ఒక ఛానల్ వాళ్లు జస్ట్ ఫర్ యు కార్యక్రమంలో యాంకరింగ్ అవకాశం ఇచ్చారు. ఆ తరువాత అనేక కార్యక్రమాలు, సోషల్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్, సెలబ్రిటీల ఇంటర్వ్యూ వంటి కార్యక్రమాలకు యాంకరింగ్ చేసింది. దూరదర్శన్ యాదగిరిలో ఆలాపన అనే డైలీ కార్యక్రమం 340 ఎపిసోడ్స్ యాంకర్‌గా చేసి మిరాకిల్స్ 'వరల్డ్ రికార్డ్'అందుకోవడమే కాకుండా పలు ఛానల్స్ తరఫున యాంకర్‌గా ఏడుసార్లు అవార్డులు అందుకుంది. వివిధ ఛానళ్ళు రూపొందిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ, బతుకమ్మ,బోనాలు వంటి పాటలలో నటించిన సుజాత, ప్రస్తుతం వి6 న్యూస్ లో ప్రసారమవుతున్న తీన్మార్ వార్తలు కార్యక్రమంలో చంద్రవ్వ పాత్రలో నటిస్తోంది. అలాగే కొన్ని కార్యక్రమాలలో మీ ఇంటి వంట (ఈటీవీ 2) సఖి (ఈటీవీ 2) తెలుగు వెలుగు (ఈటీవీ 2) లక్కీ లేడీ లప్లీ శారీ (ఈటీవీ 2) బొమ్మాళీ బాక్సాఫీస్ (ఈటీవీ 2) సుజాత నటించిన సినిమా పోస్టర్ బ్రేక్ ఫాస్ట్ (దూరదర్శన్ యాదగిరి) ఆలాపన (దూరదర్శన్ యాదగిరి) ధర్మ సందేహాలు (దూరదర్శన్ యాదగిరి) జానపదం దుమ్మురేపు (హెచ్ ఎమ్ టివి) దరువు తీన్మార్ వార్తలు (వి6)బాపు దర్శకత్వంలో శ్రీ వేంకటేశ్వర వైభవం సీరియల్‌లో దేవకీ పాత్రతో నటించిది. ఆపద మొక్కులవాడు, జన్మస్థానం వంటి చిత్రాల్లో జిందగీ, ముద్దుగారే యశోద వంటి లఘుచిత్రాలలో నటించింది ఉత్తమ యాంకర్ గా ప్రత్యేక బహుమతి బుల్లితెర పెద్ద పండుగ,రవీంద్రభారతిఉత్తమ యాంకర్ గా శృతిలయ ఆర్ట్స్ అకాడమీ వారి యాంకర్ పురస్కారాలు రవీంద్రభారతి, హైదరాబాదుసింగిడి విశిష్ట యువ పురస్కారం సింగిడి సాంస్కృతిక సంస్థ వారి సింగిడి విశిష్ట యువ పురస్కారాలు, తెలుగు విశ్వవిద్యాలయం, ఇలా మారెన్నో అవార్డులు రివార్డులు అందుకోవాలని కోరుకుందాం.

# ఎమ్మెల్సి అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణను గెలిపించండి

- నిరుద్యోగ యూవతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కలిపిస్తాం
- గోపా జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్

**మంథని, ఫిబ్రవరి 22 (పిసీడబ్ల్యూ న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) అధ్యక్షుడు అమరగాని నరసయ్య గౌడ్ కోరారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డా. ప్రసన్న హరిక్రిష్ణ గౌడ్ అసిస్టెంటు ప్రొఫెసర్ గా వివిధ స్థాయిలో భోదన చేసిన అనుభవం ఉన్నటువంటి వ్యక్తి, నిరుద్యోగ యూవతీ యువకులకు ఉద్యోగరంగాలలో స్థిరపడటానికి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు వారిని విజ్ఞాన వంతులను చేయుటకు వివిధ మార్గాలలో కృషి చేశారన్నారు. ఉచిత కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యాభోధనతో పాటు, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారని, స్వయంగా పరిశోధ నాత్మకమైనటువంటి పుస్తకాలను రచించి ప్రచురించినారని, పేద విద్యార్థినులను గుర్తించి వారికి విద్యాపరంగా ఆర్థిక సహాయం చేసారని. కరోన సమయంలో కరీంనగర్ మండలం కాట్నపల్లి గ్రామంలో తల్లి, తండ్రులను కోల్పోయి. అనాథలైన ఇద్దరు బాలికలకు తన వంతుగా సహాయంగా సన్నిహిత మిత్రుల ద్వారా విరాళాలు సేకరించి రూ. 3 లక్షల పై చిలుకు ఆర్థిక సహాయం అందించినారని బడుగు బలహీన వర్గాల నుండి మేధావిగా ఎదిగినటువంటి బీసీ గౌడ ముద్దుబిడ్డ డా. ప్రసన్న హరిక్రిష్ణ గౌడ్ కు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల, నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉన్నాడని, డాఎం పులి ప్రస్నన్న హరిక్రిష్ణ ఆశయాలను సిద్ధాంతాలు, సేవగుణములను లన్నింటిని పరిగణలోనికి తీసుకుని చట్ట సభలలో మాట్లాడే విషయ పరిజ్ఞానం, భాషపై పట్టు కలిగి ధైర్యమున్న వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ విలేకరుల సమావేశంలో గోపా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోశాధికారి పరకాల మురళి గౌడ్, కార్యదర్శులు దూలం అంజయ్య గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కుక్కీస దేవేంద్ర గౌడ్ లు పాల్గొన్నారు.






# సైనిక పాఠశాలలో టీజీ సెట్ ప్రవేశ పరీక్ష

**- ప్రిన్సిపాల్ గట్ల సురేందర్..**

**ఖానాపురం, ఫిబ్రవరి 22(పీసీడబ్ల్యూ న్యూస్):** సైనిక్ స్కూల్ అశోక్ నగర్ లో గురుకుల టీజీ సెట్ ప్రవేశ పరీక్ష నేడు ఆదివారం గురుకులాల్లో ఐదు, ఆరు ,ఏడు ,ఎనిమిది , తొమ్మి దవ తరగతిలో 2025– 26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశా లకై నిర్వహించే ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు జరుగుతుందని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ సెంటర్లో హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9:30 గంటలకు వరకు చేరుకోవాలని సూచించారు. తమ ప్రవేశ పరీక్ష సెంటర్ నర్సంపేట నుండి పాకాల మార్గంలో సుమారు 7 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. బస్సులు మరియు ఆటోలు నర్సంపేట బస్టాండ్ నుండి మరియు పాకాల క్రాస్ రోడ్ నుండి అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్ ఇంటింటి ప్రచారం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్,అదిలాబాద్, నిజాంబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కి మద్దతు కోరుతూ శనివారం గునుకుల కొండాపూర్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ కి మద్దతుగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్ పట్టుబద్రులను మొదటి ప్రాధాన్యత ప్రసన్న హరికృష్ణను ని గెలిపించాలని సింబల్ మూడో గుర్తుకు ఓటు వేయాలని జాగిరి శ్రీనివాస్ గౌడ్ అభ్యర్థిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో పట్టుభద్రులు వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, నేలపట్ల శంకర్ గౌడ్, నేలపట్ల ఎల్లయ్య గౌడ్,కొరివి విజయ్, శారద పాల్గొన్నారు.

# గోగుల కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు

**- మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ**



**నర్సంపేట, ఫిబ్రవరి 22, (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి మరియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి గోగుల జయశ్రీ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని నర్సం పేటలోని వారి స్వగృహానికి వెళ్లి జయశ్రీ చిత్రపటానికి పూలమా ల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శి ంచిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమె ంట్ సభ్యులు డీకే అరుణ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ , వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి ,రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, పెసరు విజయచందర్ రెడ్డి , కాంటెస్టెడ్ అభ్యర్థి పుల్లారావు,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, పాల్గొన్నారు



## సాగునీటి విషయంలో ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే



**తొర్రూరు ప్రతినిధి,ఫిబ్రవరి 22( పీసీడబ్ల్యు న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం లోని రైతులకు కావలసిన సాగునీరు విషయంలో ఇటీవలి రైతులకు సాగునీరు సరఫరా చేసే విధానంపై ఇరిగేషన్ శాఖ ఉన్నత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. వారు ప్రజల సమస్యలు, ముఖ్యంగా నీటి కొరత కారణంగా పంటల పరిస్థితి దృష్ట్యా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులకు సాగునీరు అందించడం ముఖ్యమైన పని మరియు ఇది వారి జీవనోపాధి కోసం అవసరం అని చెప్పారు. వారి మాటల్లో ఇది ఒక విస్తృత సమస్య కావడంతో అధికారులు ప్రతిభతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని రైతుల కోసం మనం అండగా నిలవాలని కోరారు. నీరు అందరికీ సమానంగా క్రమంగా మరియు సమయానుకూలంగా చేరవలసిన అవసరం బాధ్యత అని అన్నారు రైతులకు ఎదురయ్యే అనేక కష్టాలను తగ్గించడానికి వారి పంటలను సంరక్షించడానికి, మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి దోహదం చేయగలవని వారు ఆశించారు.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసిన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ



**చిట్యాల, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యు న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బొకె ఇచ్చి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కట్టుకూరి మొగిలి, ప్రధాన కార్యదర్శి గజనాల మహేందర్, ఉపాధ్యక్షులు చింతల మహేందర్, సహాయ కార్యదర్శి సామల ధనుంజయ, కోశాధికారి బుర్ర చక్రపాణి, కార్యవర్గ సభ్యులు ఆకుల హరీష్, రామచందర్ (చందు), చింతకింది శ్రీనివాస్, కోడెల సదానందం, గుర్రపు శంకర్. తదితరులు పాల్గొన్నారు

## దళిత మహిళను ఎమ్మెల్సీగా గెలిపించండి

### - ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(పీసీడబ్ల్యు న్యూస్):** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న టీచర్స్, పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకుల రెడ్ల ఆధిపత్యమే నడుస్తోందనీ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో ని ప్రెస్ భవన్ లో పత్రిక సమావేశం నిర్వహించారు. ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మంద జ్యోతిని గెలిపించాలని పట్టబద్ధులను కోరారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ దేశంలో మొట్ట మొదటి సారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక దళిత మహిళ అగ్ర కుల రెడ్ల మీద యుద్ధానికి దిగిందనీ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్య ను వ్యాపారంగా చేసి, ప్రభుత్వ విద్యను అపహాస్యం చేసి, కోట్లు సంపాదించిందన వారు బిజెపి అభ్యర్థి కుల గణన కే వ్యతిరేకంగా నిలబడరని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీల ఓట్లు అడుక్కుంటున్నది మరొకరు అని దుయ్యబట్టారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ అభ్యర్థులకు నిలబడే అర్హత లేదని, ఒక దళిత మహిళ మీద ఎలా పోటీలో ఉంటారనీ ప్రశ్నించారు. ఒకవేళ పోటీ లో ఉంటే వారు ప్రజాస్వామ్య వాదులే కాదని, వెంటనే వారు ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ నుండి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. పట్టభద్రులకు మద్యం డబ్బులు పంచిన ఎస్సీ ఎస్టీ కేసులు పెడతామని హెచ్చరించారు. 90% మంది బీసీ ఎస్సీ ఎస్టీ అగ్రకుల పేద ఉద్యోగ, నిరుద్యోగ యువత తరపున మంద జ్యోతి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని, అంబేద్కర్ ఇచ్చిన ఓటు ఖడ్గం తో ఈ రెడ్ల ను ఓడించి మంద జ్యోతి గారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు తాళ్ళ నరేష్,సదన్, బుగ్గ రాజు, గాజుల రవి, బాబు ,శ్రీకాంత్,రాజేంద్ర ప్రసాద్,యాదగిరి, బాబు,అనిల్,చంద్రశేఖర్,సురేష్, రవి తేజ,సందీప్, భూపతి,సదానందం,వెంకటేష్ పాల్గొన్నారు.

# జనాభా దామాషా ప్రకారం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలి

**● బీసీ కులగణన దేశానికే ఆదర్శం ● రేవంత్ నాయకత్వంలో సామాజిక న్యాయం ● బీసీలంతా ముఖ్యమంత్రి రేవంత్ కు రుణపడి ఉంటాం.. ● ముదిరాజ్ లను బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చండి ● ముఖ్యమంత్రికి వినతిపత్రం నీలం మధు ముదిరాజ్ అందజేత.. ● సీఎం రేవంత్ ఆధ్వర్యంలో పూలే భవన్ లో బీసీ ముఖ్య నేతల సమావేశం**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన ద్వారా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. శనివారం జ్యోతిరావు పూలే భవన్ (ప్రజా భవన్ ) లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీలో బిల్లు అంశంపై బీసీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సత్కరించి బీసీల అభ్యున్నతికై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి సమక్షంలో వినతి పత్రం అందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టే అంశంతో పాటు బీసీల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చించారు. ఇప్పటివరకు తమ వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రత్యేకంగా మరొకసారి స్పెషల్ కులగణన డ్రైవ్ ను ఏర్పాటు చేసిన విషయం పై చర్చ జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పలువురు బీసీ నాయకులు ముఖ్య నేతలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా నీలం మధు జనాభా దామాషా ప్రకారం బీసీ లోని అన్ని కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం రిజర్వేషన్లు కల్పించే అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. దానికి తోడు చిరకాలంగా ముదిరాజుల డిమాండ్ అయిన బీసీ "డీ" నుంచి బీసీ "ఏ" లోకి చేర్చాలని ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తు దీర్ఘ కాల డిమాండ్లను పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తూ బీసీ కుల గణన చేపట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ అసెంబ్లీ లో చట్టబద్ధత కల్పిస్తున్నారని తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి త్వరలో రాజ్యాంగ అంశాలకు అనుగుణంగా బిల్లును ఆమోదించనున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడలేని లేనివిధంగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యావత్ బీసీ సమాజం రుణపడి ఉంటుందని స్పష్టం చేశారు. యావత్ దేశం అబ్బురపడేలా నిర్ణయం తీసుకున్న రేవంత్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ లో చట్టబద్ధత తర్వాత అన్ని వర్గాలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మాల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు,బీసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో యువతకు ప్రాధాన్యతను ఇవ్వాలి!

**● సోషల్ మీడియాలో యువజన కాంగ్రెస్ నాయకులు యాక్టివ్ కావాలి ● ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి వివరించండి ● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి ● త్వరలో గ్రామ గ్రామాన యువజన కాంగ్రెస్ కమిటీలు ● రామచంద్రు నాయక్‌పై అసత్య ఆరోపణలు మానుకోండి ● స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పాత్ర పోషించాలి ● డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శాగంటి సందీప్**



**కురవి, 22(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులో గత కొన్ని రోజుల క్రితం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివశరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతులను ముగించుకొని సొంత నియోజకవర్గానికి వచ్చిన డోర్నకల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు శాగంటి సందీప్ ని నియోజకవర్గ వివిధ మండల అధ్యక్షులు ఘనంగా శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులకు సూచించారు. అంతేకాకుండా యువత తలుచుకుంటే కానిది ఏం లేదని చెప్పుకొచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శాగంటి సందీప్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీని కోరారు, నియోజకవర్గ స్థాయిలో యువజన కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నిత్యం పోస్టులు పెట్టాలని మనవి చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ పైన అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు, 2010 లో రామచంద్రు నాయక్ అసలు రాజకీయాల్లోనే లేరని గుర్తు చేశారు. రాజకీయాల్లోకి రాకముందు జరిగిన భూమి వివాదానికి ఈరోజు రాజకీయానికి సంబంధం ఏముందో ఒకసారి గమనించాలని కోరారు. కొంతమంది జర్నలిస్టు ముసుగులో రాజకీయం చేస్తున్న వ్యక్తులు కావాలని రామచంద్రు నాయక్ ఎదుగుదలను ఓర్వలేక కావాలని తన ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా అనేక వాట్సాప్ లో పోస్టులు పెడితే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు. తన భూమి తన వ్యక్తిగత విషయమని దానిని పార్టీకి, ప్రభుత్వానికి పూయడం సబాబు కాదని అన్నారు. రామచంద్రు నాయక్ ను రాజకీయంగా ఎదురుకోలేకనే వ్యక్తిగతంగా దాడులు చేస్తున్నారని హేదేవా చేశారు. రామచంద్రు నాయక్ ఒక డాక్టర్ గా వైద్యం చేసుకుంటే అనేక లక్షల సంపాదించేవాడని డబ్బుని పక్కనపెట్టి పేద ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతోని డోర్నకల్ నియోజకవర్గంలో 10 - 15 సంవత్సరాలు తిరిగి ఎమ్మెల్యే అయితే కొంతమంది ఓర్చుకోలేకనే ఒక గిరిజన నాయకుని పై ఇవన్నీ చేస్తున్నారని గుర్తు చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపుకు పునాదులు వెయ్యాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ చిన్నగూడూరు మండల అధ్యక్షుడు దాసరి రాజు ముదిరాజ్, డోర్నకల్ అధ్యక్షులు బట్టుల రాజు, కురవి మండల అధ్యక్షులు దడిగల శరత్, మరిపెడ అధ్యక్షుడు బానోతు నరేష్, వైస్ ప్రెసిడెంట్ సునీల్, సురేష్, ప్రధాన కార్యదర్శి మేఘనాథ్, రమేష్, స్వాతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకులాల నోట్లను తిరస్కరించి, ఓట్లను బీసీలకు వేయండి

**● ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పూల రవీందర్ గెలుపు ● రాష్ట్ర రాజకీయాలకు మలుపు ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**




**ఖమ్మం, ఫిబ్రవరి 22 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అగ్రకులాల నోట్లను తిరస్కరించి, ఓట్లను బీసీలకు వేసి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పూల రవీందర్ గెలుపు రాష్ట్ర రాజకీయాలకు మలుపుగా మార్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బిసి అభ్యర్థ పూల రవీందర్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీసీలను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమవుతుందని, రాష్ట్ర రాజకీయాలను, రేపటి భవిష్యత్ ను బీసీలే శాసించనున్నారని ధీమా వ్యక్తంచేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రేస్ క్లబ్ లో బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించడానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 26వ తేదీ వరకు ఎన్నికలు జరిగే జిల్లాలో "ఓటు మనదే - సీటు మనదే", "మేము ఎంతో మాకు అంత" అనే నినాదంతో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి పూల రవీందర్ ను బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు అంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో అగ్రకుల అహంకార రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమని అన్నారు. నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 27 వేల ఓట్లు ఉంటే కేవలం 2000 ఓటు మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి ఉన్నాయని మిగతా 25 వేల ఓట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే ఉన్నాయని ఐదు శాతం కూడా లేని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు అభ్యర్థులు నిలబడితే 90 శాతం ఉన్న బీసీలు ఒక్కరే ఉన్నారని దీనితో బీసీల ఓటు బీసీలు వేసుకున్న 100శాతం విజయం సాధించి తీరుతారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 5 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పెరుతో రెడ్లకు బి పామ్ లు ఇచ్చాయని, బీసీలకు మాత్రం టికెట్లు నిరాకరించి బహుజనులను అవమానించారని, అందుకే ఈ ఎన్నికలలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజకవర్గంలో ఓటును ఆయుధంగా చేసుకుని రెడ్ల పాలనకు బహుజనులు అంతా ఏకమై వారికి చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో "బీసీల ఓటు బీసీలకే" వేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న పూల రవీందర్ గెలుపు ఇప్పటికే కాయమైందని, ఇక మెజార్టీనే మిగిలి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ డాక్టర్ కేవీ కృష్ణారావు, బీసీ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పేళ్లూరి విజయ్ కుమార్, ఖమ్మం జిల్లా సంచారజాతుల సంఘం కన్వీనర్ వల్లె సోమరాజు, బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మోత్కూరి వెంకటేశ్వరచారి, పసుపులేటి నాసరయ్య, బీసీ సంక్షేమ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం కొత్తగూడెం అధ్యక్షులు అంకిరెడ్డి ప్రసాద్, బీసీ కులాల ఐక్యవేదిక బాధ్యులు పద్మాచారి నరేందర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఎకరానికి 100% సాగు నీరు అందించే బాధ్యత నాది

● పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ● పొలాల వద్దకు వెళ్లి సాగు నీటి అవసరాలను రైతులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ● రిజర్వాయర్ వద్దే స్థానిక రైతులతో ముఖాముఖీ ● రైతులకు ఇబ్బంది లేకుండా పంట పొలాలకు నీరు అందించే బాధ్యత నాదని హామీ





**హనుమకొండ, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులు పండించే ప్రతీ ఎకరానికి 100శాతం సాగు నీరు అందించే బాధ్యత నాదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు హామీ ఇచ్చారు. చిల్పూర్ మండలం ఫతేపూర్, గడ్డ తండా గ్రామాల పరిధిలోని పంట పొలాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పొలాల వద్దకు వెళ్లి పంట ఏవిధంగా ఉంది.... సాగు నీరు అందుతుందా అనే విషయాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మల్లన్నగండి రిజర్వాయర్ వద్దకు వెళ్లి రిజర్వాయర్ లోకి నీటి పంపింగ్ ను పరిశీలించారు. నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి వచ్చే 15రోజులు రిజర్వాయర్ లోకి నీటి పంపింగ్ కొనసాగాలని ఆదేశించారు. రిజర్వాయర్ వద్దే స్థానిక రైతులతో ముఖాముఖీ నిర్వహించారు. సాగు నీటి సమస్యలను ఎమ్మెల్యే గారికి వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పూర్తి అయ్యేవరకు 100శాతం నీటిని అందిస్తానని స్పష్టం చేశారు. మల్లన్న గండి ఎడమ కాలువ నిర్మాణానికి సర్వే పూర్తి అయి భూ సేకరణ కూడా జరిగిందని త్వరలోనే ఎడమ కాలువ నిర్మాణం పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని వెల్లడించారు. వారం రోజులలో నీటి పారుదల శాఖ అధికారులు, ఆర్డీవో, ఇతర అధికారులతో ఇక్కడే సమీక్షా నిర్వహిస్తానని అన్నారు. సాగు నీరు విషయంలో అధికారులతో సంబంధం లేదని ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నాదని తెలిపారు. సాంకేతిక సమస్యల వల్ల నెల రోజులు మోటార్లు నడవక పోవడం వల్ల రిజర్వాయర్లలో నీటి నిలువలు పడిపోయాయని మళ్ళీ వారం రోజుల నుండి మోటార్లు నడుస్తున్నాయని వివరించారు. ఏదీ ఏమైనా రైతుల పంటలకు నష్టం కలగకుండా నీటిని అందిస్తానని అది నా బాధ్యత అని హామీ ఇచ్చారు. రానున్న 45రోజులు ఎట్టిపరిస్థితుల్లో నీటి పంపింగ్ ఆగడానికి విలులేదని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే బోడబండ తండాకు 6నెలల్లో సాగు నీరు అందిస్తానని తండా రైతులకు హామీ ఇచ్చారు. వచ్చే వర్షాకాలంలోపు పైపు లైన్ సామర్థ్యం పెంచి చెరువు నింపి రెండు పంటలకు సాగు నీరు అందే విధంగా చేస్తానని వెల్లడించారు. దీంతో రైతులు ఎమ్మెల్యే స్వయంగా వచ్చి తమ సమస్యలు తెలుసుకొని పంట పొలాలకు సాగు నీరు అందించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరామ్ చిత్రపటానికి పాలాభిషేకం

● ఆర్.యం.పి, పి.యం.పి గ్రామీణ వైద్యులు



**నర్సంపేట ఫిబ్రవరి 22, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ సాధన ఉద్యమంలో జేఏసీ చైర్మన్గా కీలకమైన పాత్ర పోషించడమే కాకుండా తాను ఒక ప్రజా ప్రొఫెసర్ గా, ప్రజా మేధావిగా అనేక దశాబ్దాలుగా విద్యా, వైద్య రంగాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కావాలని కృషి చేస్తున్న ప్రజా మేధావి. ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉండి ప్రజలందరికీ ఆరోగ్యం అందడంలో ఆర్ఎంపీ పి,ఎంపీల పాత్ర కీలకమైనదని గుర్తించారు కాబట్టే కోదండరాం కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలని బలంగా డిమాండ్ చేస్తున్నారు. దీన్ని జూనియర్ డాక్టర్స్, ఐఎంఏ డాక్టర్లు అపార్థం చేసుకుని ఆయనపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ దుష్ప్రచారాన్ని ఖండిస్తూకోదండరాం కి మద్దతుగా ఆయన చిత్రపటానికి నర్సంపేట అమరవీరుల స్తూపం వద్ద పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అనుభవివైద్య సంఘాల సమైక్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏ వెంకటనారాయణ మాట్లాడుతూ ఆర్ఎంపి పిఎంపి సంఘాల ఉమ్మడి వేదికకు నిరంతరం అండగా నిలుస్తూ ప్రజల ఆరోగ్యం కోసం తపిస్తున్న కోదండరాం సార్ కి అండగా నిలవడం అందరి బాధ్యత అని తెలిపారు. కమ్యూనిటీ పారామెడిక్స్ శిక్షణ ఇవ్వడానికి తగిన ప్రణాళిక రూపుదిద్దుకుంటున్నది. తెలంగాణ వైద్య మండలి దాడులను ఆపడానికి కేసులు ఎత్తి వేయడానికి కోదండరాం సార్, ఉమ్మడి వేదిక తన వంతు ప్రయత్నాలు చేస్తున్నది. అందులో భాగమే పిసిసి ప్రెసిడెంట్ ని కలిసి వారి ద్వారా చెప్పించడం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ద్వారా ఆపే ప్రయత్నాలు చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు పి మధు, ఎండి సిరాజుద్దీన్, ధనంజయ్ డివిజన్ నాయకులు కే భరత్ కుమార్,ఎన్ సుధాకర్, గులాంబాబా,కే వెంకటేశ్వర్లు ఎం రాజు,అంకుశావళి,రాములు,కుమార్, యాకాంతం,విజయ్,ఇబ్రహీం,మురళి తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తీక్‌ను కలిసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**జగిత్యాల,ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ కాసుగంటి నారాయణరావు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ క్రీడా సాంస్కృతిక దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా. జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ ని పోలీస్ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

# డా. అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించండి

● సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



**మంథని, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన (లైబ్రరీ) నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఎన్టీపీసీ మాతంగి కాలనీకి వచ్చిన ఎంపీ వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో డాక్టర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం గతంలో స్థలం కేటాయించడం జరిగిందని, అందులో తమరి హయంలో భవనం నిర్మించాలని అన్నారు. తాము డాక్టర్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ సంస్థలో పనిచేస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా ఆయన స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ను స్థాపించి, నిరు పేదలకు విద్యా, వైద్యం, ఉపాధి మొదలైన సదుపాయాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ వారి తాత కాక వెంకట స్వామి తనకు చెప్పిన మాటలు గుర్తు చేసుకున్నారు. ఎవరైనా ఏదైనా సమస్య మన వద్దకు తీసుకొని వస్తే తప్పకుండా పరిష్కరించాలని తెలిపే వారని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నానని త్వరలోనే మీ సమస్యలకు పరిష్కారం చూపెడతానని హామీ ఇచ్చారు. సమతా సైనిక దళ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంఛార్జిగా రుద్ర సంతోష్ కుమార్..

● ఉత్తర్వులు జారీ చేసిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్...



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంఛార్జిగా రుద్ర సంతోష్ కుమార్ ఎంపికయ్యారు, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో 31 ఎస్సి, ఎస్టీ అసెంబ్లీ ఇంచార్జిగా, అలాగే ఏఐసిసి వార్ రూమ్ ఇంచార్జిగా రుద్ర సంతోష్ కుమార్ పనిచేశారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో సెంట్రల్ వార్ రూమ్ కోచైర్మన్ గా పనిచేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కులగణన సర్వేకి కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, పార్టీకి – ప్రభుత్వానికి మధ్య వారధిగా ఏర్పాటు చేసిన "టిపిసిసి కనెక్ట్ సెంటర్" ను ఇంఛార్జిగా ఉంటూ, వేలాది మంది కార్యకర్తలతో నిత్యం అనుసంధానం చేస్తూ పనిచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో "మిషన్ మ్యాన్" గా, అలాగే పార్టీ కోఆర్డినేషన్ లో పేరొందిన రుద్ర సంతోష్ కుమార్ కి ఈ బాధ్యతలు ఇవ్వడం శుభపరిణామని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# పాలకుర్తి చౌరస్తాలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే




**తొర్రూరు ప్రతినిధి, ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రం లోని రాజీవ్ చౌరస్తాలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు స్థానికులు, వాహనదారులు, మరియు వ్యాపారస్తులు చెప్పడంతో, ఈ సమస్యపై తీవ్ర స్పందన వ్యక్తం చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక దృష్టిని ఈ ప్రాంతంపై సారించారు. ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బ్రిడ్జెస్) శాఖ అధికారులతో మాట్లాడి రాజీవ్ చౌరస్తాలో రింబుల్ స్ట్రిప్స్ (సడలించే ప్యాడ్స్) ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రింబుల్ స్ట్రిప్స్ చౌరస్తాలో వాహనాలు వేగంగా రాకపోవడానికి దారి మరచిపోకుండా ప్రమాదాలను నివారించడంలో అనేక ప్రయోజనాలు కలిగిస్తాయని వారు భావించారు. ఈ నిర్ణయం ద్వారా స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభించింది ప్రత్యేకంగా వాహనదారులు మరియు చౌరస్తాలో ఉన్న షాపు యజమానులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ చర్య వల్ల వారు తమ వ్యాపారాలు, ప్రజల భద్రత పట్ల మరింత అవగాహన పెంచుకుంటారని భావిస్తున్నారు. ఈ విధంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తీసుకున్న చర్యలు, చౌరస్తాలోని రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు, ప్రజల ప్రాణాలు కాపాడడానికి దోహదపడుతుందని అన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావుకు గాయాలు



**జగిత్యాల,ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మద్దతుదారులు, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గ్రాడ్యుయేట్ %MLC% స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న యాదగిరి శేఖర్ రావు తృటిలో ప్రమాదాన్ని తప్పించుకున్నారు. నిజామాబాద్‌లో %MLC% ఎన్నికల ప్రచార కార్యక్రమం ముగించుకుని కరీంనగర్‌కు వెళ్లే మార్గంలో కోరుట్ల వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆయన కాలుకు తీవ్ర గాయమైంది. అయితే, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. మద్దతుదారులు, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎన్ని సమస్యలు ఎదురైనా ప్రజాసేవపై తనకున్న నిబద్ధతను కొనసాగిస్తానని, మీ అందరి ఆశీస్సులు నా పై బలంగా ఉండడం వలన నాకు ఏమి కాలేదు అని యాదగిరి శేఖర్ రావు గారు తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్, నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

- బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్, నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గెలిపించు కోవాల్సిన చారిత్రక అవసరం పట్టభద్రులపై ఉందన్నారు. పోటీలో ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో సేవ చేసే గుణం, పనులు చేసి పెట్టే సత్తా ఎవరికి ఉందో పట్టభద్రులు బేరీజు వేసుకోవాలని, ఓటు వేసే విషయంలో విజ్ఞతను ప్రదర్శించాలని ఆయన పట్టభద్రులను కోరారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నరేందర్ రెడ్డి అధ్యాపక వృత్తి చేపట్టి విద్యాసంస్థల అధిపతి వరకు ఎదిగారని, ఎంతో పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా ఫీజుల్లోనూ రాయితీ కల్పిస్తున్నారని, అన్నారు.

# మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**చిట్యాల, ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం చల్లగరిగ గ్రామ వాస్తవ్యులు దూదిపాల రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి ఫోటో కు నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేసిన చిట్యాల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ వారి వెంట బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామెర రాజు కుమార్ సీనియర్ నాయకులు నీలి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు

# ఆర్థిక సహాయం అందించిన చెందుర్తి రుద్రంగి మండలాల అర్చకులు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22(పీసీడబ్ల్యు న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాచెందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో గల డీడీఎన్ హనుమాన్ దేవాలయ అర్చక స్వామి కొల్లాపూర్ వేణుమాధవ్ శర్మా రోడ్ ప్రమాదం లో ఆకస్మిక అకాల మరణం చెందిన కారణంగా చెందుర్తి –రుద్రంగి మండల దూప దీప నైవేద్య అర్చక బృందం( 14) అర్చకులు అందరూ కాలిసి కీర్తి శేషులు .కొల్లాపూర్ వేణుమాధవ శర్మ ఇంటికి వెళ్లి పరామర్శించీ వారి కుటుంబానికి చెందుర్తి రుద్రంగి మండల అర్చక సంఘం తరుపున 25000 /– ఇరువై ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది

# డాక్టర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతు ఓయు జెఏసి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(పీసీడబ్ల్యు న్యూస్):** నాలుగు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ఓయూ జెఏసి అన్ని విద్యార్థి సంఘాల మద్దతు ప్రకటించారు ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లో రెండు ప్రధాన జాతీయ పార్టీ అగ్రవర్ణాల పెత్తందారులకు మాత్రమే టికెట్ ఇచ్చి ప్రోత్సహించింది డాక్టర్ ప్రసన్న హరికృష్ణ బహుజన బిడ్డ కాబట్టి పూర్వ ఉస్మానియా విద్యార్థిగా విద్యను అభ్యసించి ఎంతోమంది విద్యార్థులకు తను నేర్చుకున్న విద్యను విద్యాదానం చేసి ఎన్నో పుస్తకాలను రచించి ఉచితంగా విద్యను నేర్పి విద్యార్థులను ప్రోత్సహించిన ప్రసన్న హరి కృష్ణకు ప్రతి ఒక్క పట్టభద్రుడు ప్రోత్సహించి ఆ నిరుపేద బిడ్డను గెలిపించి మండలిలో బహుజన గొంతుగా వినిపించేందుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసిన ఓయూ జెఏసి నాయకుడు కోడూరు రఘు



## కేంబ్రిడ్జ్ మాంటిస్సోరి ప్రీ-స్కూల్‌లో
# కిడో సైన్స్ ఎగ్జిబిషన్





**హనుమకొండ, ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ 56 వ డివిజన్ గోపాల్‌పూర్ లో జరిగిన కేంబ్రిడ్జ్ మాంటిస్సోరి ప్రీ-స్కూల్ కిడో సైన్స్ ఎగ్జిబిషన్ లో ముఖ్య అతిథిగా వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కే ఆర్ దిలీప్ రాజు పాల్గొని పిల్లలను ప్రోత్సహించి, వారిని సంతోషపెట్టారు. హన్మకొండ కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు RTA (HNK) సభ్యుడు పల్లకొండ సతీష్,కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కౌటిల్ రెడ్డి,వంశీ కృష్ణ ,చంద్రమోహన్, హన్మకొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డోలి సాగర్‌లు పాల్గొన్నారు

# వేలాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ

**మంచిర్యాల,ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26 నుండి 28 వరకు జరిగే వేలాల జాతర ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ పోలీస్ అధికారులతో కలిసి వేలాల గుట్టపైన,గ్రామంలో గల దేవాలయం,తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,ఏలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్డు మరమ్మతులు చేయించాలని జాతర సమయంలో ట్రాఫిక్ సమస్యలు, జాతరకు వచ్చిన భక్తులకు దేవుడి దర్శనం గోదావరి నది లో స్నానం గట్టాల సమస్యల పై సూచనలు చేశారు. ఈ పర్యవేక్షణలో డిసీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**మేడ్చల్ ,ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ఉప్పల్ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాధి మరియు ముభారాక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, రామంతా పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, MROకార్యాలయ సిబ్బంది ,BRS నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డాక్టర్ నిర్లక్ష్యం వల్ల తల్లి మృతి..



**పెద్దపల్లి,ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్ల తల్లి మరణించింది. పెద్దపల్లి మండలం పెద్దబొంకురు గ్రామనికి చెందిన కలవైన.సౌమ్య వై ఫ్ ఆఫ్.నవీన్ శుక్రవారం ఉదయం 21 రోజున పెద్ద ఆపరేషన్ చేయగా రాత్రి 2 గంటలకు సీరియస్ కండీషన్ లో తల్లి ఉందని కరీంనగర్ హాస్పిటల్ కు పంపించారు. అక్కడి డాక్టర్లు తల్లి చనిపోయింది. అని తెలిపారు. పదే పదే ఇలా అవుతున్నా ఎందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది,పేద ప్రాణాలకు విలువ లేదా?తల్లి మరణానికి ఎవరు కారకులు? ప్రభుత్వం వారి పైన ఎలాంటి చర్యలు తీసుకుంటుంది. ఆస్పత్రిలో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి మరణించడంతో ఆ బిడ్డ ఇప్పుడు అనాధ తనకి తల్లి ప్రేమను ఎవరు చూపిస్తారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అధికారులు, సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల,ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో డిఎస్పి లు, సి.ఐ పోలింగ్ రోజు,పోలింగ్ ముగిసిన తరువాత భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ. ఎమ్మెల్సీ ఎన్నికల ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించి నిఘా ఉంచాలని అన్నారు. ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకం అని పోలింగ్ ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా సాగేందుకు వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అదికారులను ఎస్పి ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలను కాపాడడం, ఎన్నికల నియమావళి పాటించబడేలా చూడడం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిరోధించడం వంటి బాధ్యతలు పోలీస్ అధికారులపై ఉంటుందని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే శాసన మండలి ఎన్నికల ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని, ఇతర శాఖలతో సమన్వయంతో చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ కి సంబందించి 71 పోలింగ్ కేంద్రలో 36,423 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను పటిష్టమైన ఎస్కార్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించవలసి ఉంటుందని అన్నరు. జిల్లా ప్రజలు మరియు ఓటర్లు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క సమావేశంలో అదనపు ఎస్పీ భీమ్ రావు ,డిఎస్పి లు రఘు చందర్, రాములు,%వాదీ% ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ సి.ఐ లు రాంనరసింహారెడ్డి, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ వేణు పాల్గొన్నారు.

# పట్టభద్రుల, ప్రజల శ్రేయస్సు కోసం నా నిరంతర పోరాటం

● అధికార పార్టీపై మదనం గంగాధర్ ఆవేదన



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి,ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేను మదనం గంగాధర్, మాజీ డీఎస్పీ (వీఆర్ఎస్). అదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో గెలిచే అత్యధిక అవకాశాలు కలిగిన అభ్యర్థిగా పోటీ చేశాను. నా లక్ష్యం పట్టభద్రుల మరియు ప్రజల సమస్యలను పరిష్కరించడమే. ఇందుకోసం నా ప్రచారంలో పేర్కొన్న మేనిఫెస్టో అంశాలను గమనించిన అధికార పార్టీ, నా పై ఉన్న ప్రజాధారణను గమనించిన అధికార పార్టీ, ముఖ్యమంత్రి గారు పిలిచి, శ్రీధర్ బాబు గారి సమక్షంలో సడన్‌గా నా పై కండువా కప్పి నన్ను ఖతం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు గారు, సీనియర్ లీడర్ మాజీ పిసిసి హనుమంత్ రావు గారి సమక్షంలో పట్టభద్రుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ప్రభుత్వం మరియు పట్టభద్రుల వారధిగా ఉండాలని కోరటం జరిగింది. ఈ హామీపై విశ్వాసం ఉంచి, పట్టభద్రుల మరియు ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం భాగస్వామ్యంగా పనిచేస్తుందనే నమ్మకంతో బరిలో నుంచి తప్పుకున్నాను. కానీ నామినేషన్ ఉపసంహరణకు ఇప్పటికి పది రోజులు గడిచినా, అధికార పార్టీ నుంచి ఎలాంటి స్పష్టమైన హామీ రాలేదు. ఇంతవరకు నేను లిఒక లక్షకు పైగా పట్టభద్రుల ఓటు నమోదు చేయించానులి. నాపై విశ్వాసం ఉంచిన వేలాది కార్యకర్తలు, పట్టభద్రుల వర్గాలు మరియు లక్షల సంఖ్యలో ప్రజల మద్దతును పొందాను. సమాజం మొత్తం నా లాంటి వారి రాక కోసం ఎదురుచూస్తుందనే స్పష్టంగా అర్థమవుతోంది. అయితే, నేను వైదొలగిన తరువాత, అధికార పార్టీ తన ప్రచారంలో ఎక్కడా నన్ను భాగస్వామ్యం చేసుకోలేదు. ఇప్పటికీ వారి నుంచి సరైన స్పందన రాలేదు. ఇది అనేక అనుమానాలకు దారితీస్తోంది. అంతేకాదు, కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారు. నేను ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వలేదు, నా నిజాయితీని ఎవరూ కొనలేరు. నా లక్ష్యం స్పష్టంగా పట్టభద్రుల మరియు ప్రజల సంక్షేమంలి కోసం పని చేయడమే. ఈరోజు నా వర్గాలతో, శ్రేణులతో జరిపే సమావేశంలో ఒక కీలక నిర్ణయానికి రానున్నాను. మా ఆలోచనలను, పథకాలను వెల్లడిస్తూ లితదుపరి కార్యాచరణ ప్రకటించనున్నాను. ఈ రోజు లిప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సాక్షిగాలి చెప్పదలచుకున్నది ఏమిటంటే, లినేను ఎటువంటి ప్యాకేజీకి అమ్ముడుపోయేవాడిని కాను, నా స్వభావాన్ని, నా నిష్ఠను ఎవరూ కొనలేరు. నా కోసం అహర్నిశలు శ్రమించిన నా శ్రేయోభిలాషులు ఈ పరిస్థితి వల్ల కలిగిన బాధతో అపార్థం చేసుకున్నారు. వారందరికీ ఈ ప్రెస్ మీట్ సాక్షిగా క్షమాపణలు కోరుతున్నాను. నేను మీ వాడను. నేను ఏ స్వభావంతో నా ఉద్యోగ జీవితాన్ని వదిలివచ్చానో, అదే విధంగా కొనసాగుతాను. లిలిప్రజా సంక్షేమమే నా స్వార్థం. అధికార పార్టీలో భాగమవ్వాలని కోరుకున్నాను. కానీ అది ఆశించిన విధంగా జరగకపోతే లిలిదాన్ని ధిక్కరిస్తానుఈ రోజు సాయంత్రం వరకు నా శ్రేణులతో మరియు నా టీమ్స్‌తో చర్చించి, లిఎవరికి మద్దతు ఇవ్వాలో వెల్లడించనున్నాను- మదనం గంగాధర్, మాజీ డీఎస్పీ (వీఆర్ఎస్)(పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి – వీవీ)

# ఇసుక రీచ్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**జగిత్యాల,ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో గల ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. రీచ్ నుండి రోజువారీగా ఎంత ఇసుక తరలిస్తున్నారు. ఎవరెవరు తీసుకెళ్తున్నారు. అని ఇసుక రీచ్ నిర్వహించే అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని, ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## కాసుగంటి కుటుంబం ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ చేతులమీదుగా నగదు పురస్కారాలు అందజేత



**జగిత్యాల,ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల క్రీడా ,సాంస్కృతిక దినోత్సవమును పురస్కరించుకుని కాసుగంటి కుటుంబం ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 3-30 గంటల ప్రాంతంలో ప్రధాన గ్రూప్ లలో ప్రతిభావంతులైన కళాశాల విద్యార్థులకు సుమారు 2.50 లక్షల విలువ గల నగదు పురస్కారాలు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ. అశోక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్, కాసుగంటి కుటుంబం ప్రతినిధి వకీల్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యా అధికారి నారాయణ, కళాశాల పూర్వ విద్యార్థి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ ప్రభత్వ కళాశాలల ప్రిన్సిపాల్ లు, ఎన్ సి సి కళాశాల అధికారి రాజు, అధ్యాపక బృందం, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంకు విచ్చేసిన జస్టిస్ పుల్ల కార్తీక్ కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, కాసుగంటి కుటుంబం ప్రతినిధి, వకీల్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ మాట్లాడుతూ. ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా తాను ఈ కార్యక్రంలో పాల్గొనడం అదృష్టమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో స్ఫూర్తినిస్తాయనీ, విద్యాభివృద్ధికి సహకరిస్తున్న కాసుగంటి కుటుంబానికి, నిర్వహిస్తున్న లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రతీ విద్యార్థి కష్టపడి చదివితేనే వృద్ధిలోకి రాగలరన్నారు. అలాగే తాను ఈ స్థాయికి రాగలిగానంటే అది అద్యాపక బృందం కృషి అన్నారు. కాసుగంటి కుటుంబం అందిస్తున్న స్ఫూర్తితో తాను సైతం వచ్చే సంవత్సరం నుండి ఎస్ కె ఎన్ ఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలల ఉత్తమ విద్యార్థులకు తన తల్లితండ్రుల పేరిట గోల్డ్ మెడల్ ప్రధానం చేస్తానని ప్రకటించారు. అలాగే కాసుగంటి కుటుంబం ప్రతినిధి, వకీల్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. జగిత్యాల ప్రాంతంలో విద్యభివృద్ధికోసం పాటుపడడమే తమ కుటుంబం ప్రధాన ధ్యేయమన్నారు. కళాశాల అభివృద్ధికోసం తమ తాత గారైన కాసుగంటి నారాయణ రావు అందించిన సుమారు 32 ఎకరాల భూమి కాపాడడంతో పాటుగా అక్రమణకు గురికాకుండా కాపాడదంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అందిస్తున్న సహకారం పట్ల ధన్యవాదాలు తెలిపారు. కాసుగంటి కుటుంబం గత 8 సంవత్సరాలకు పైగా విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహం వారి ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ విద్యార్థిలో చదువుతో పాటుగా, సామాజిక దృక్పథం అలవర్చుకోవాలని, ఈ పురస్కారాలకు సార్థకత తేవాలన్నారు. అలాగే,శ్రీ కాసుగంటి కుటుంబం అందించే నగదు పురస్కారాలను ఎస్ కె ఎన్ ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైతం వచ్చే సంవత్సరం నుండి అందిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన కళాశాల విద్యార్థులకు కాసుగంటి కుటుంబం అందజేసే నగదు పురస్కారాలలో ప్రతి విద్యార్థికి రూ. 40 వేల రూ. ల నగదు పురస్కారంతో పాటుగా మరో నలుగురు విద్యార్థులకు సైతం నగదు పురస్కారంలను హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్, కాసుగంటి కుటుంబం ప్రతినిధి, వకీల్ సాబ్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.

# నాటక రంగానికి భారతీయ నాటక కళాసమితి జీవం పోస్తున్నది

● కళాకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ● వర్ధన్నపేట భారతీయ నాటక కళాసమితి విశిష్ట సేవలు ● 50 ఏళ్లుగా కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయం: ఎంపీ డా.కడియం కావ్య





**హనుమకొండ, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతరించిన పోతున్న నాటక రంగానికి భారతీయ నాటక కళాసమితి జీవం పోస్తున్నదని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం వర్ధన్నపేటలోని SSS కళావేదికలో భారతీయ నాటక కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 51వ ఉభయ తెలుగు రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటికల పోటీల కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్రస్థాయి నాటికల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... అనేక మంది కళాకారులకు వేదికగా వర్ధన్నపేట భారతీయ నాటక కళాసమితి నిలిచిందని తెలిపారు. ఐదు దశాబ్దాలుగా పూర్వ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల స్థాయిలో కళాకారులను ఆహ్వానించి నాలుగు రోజులపాటు నాటికల పోటీలను నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ కళారంగంతోనే సాధ్యమని అన్నారు. ఆధునిక యుగంలో యువత, పిల్లలు, మహిళలు సైతం టీవీ, సినిమాలు, సెల్‌ఫోన్లకు బానిసై మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో కళాసమితి ఆధ్వర్యంలో కళాకారులు తమ ప్రదర్శనలతో ప్రజలకు భారత సంస్కృతిని వివరిస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ప్రజల దరికి చేరవని, కళా రూపంలో ప్రజలకు ఏది చెప్పినా త్వరగా చేరిపోతుందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళా రంగాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తూ కళాకారులకు అండగా నిలుస్తుందని తెలియజేశారు. ప్రజలు కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వారి ప్రదర్శనలతో ప్రజలు ఎంతో చైతన్యవంతులవుతారని చెప్పారు. వర్ధన్నపేట అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కళాకారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

